మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగులాంబ గద్వాల /నారాయణపేట

# కార్యకర్తలకు అండగా ఉంటాం..

- అర్థరాత్రి కూడా స్పందించి అత్యవసర సేవలందించాం..
- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్
- 100మందికిపైగా బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి

**మహబూబ్‌నగర్‌బ్యూరో, ఆగస్టు17, ప్రభాతవార్త:** అర్థరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా మహబూబ్‌నగర్ ప్రజలకు ఆపదలో ఆరోగ్యపరంగా ఆదుకున్నామని, ఎన్ని సమస్యలు ఎదురైనా అండగా నిలుస్తామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని చిన్నదర్పల్లిలో బీజేపీ నాయకులు, వార్డు అధ్యక్షుడు గోవిందు, ఆంజనేయులు, వెంకటయ్య, చంద్రయ్య, యాదయ్య, సత్తయ్య, మోహన్, కావలి వెంకటయ్య, శేఖర్ సహా సుమారు 100మంది మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా చెన్నయ్యఅనే వ్యక్తికి తన కాలువిరిగిపోతే రూ.4లక్షలు సాయం అందించి మంత్రి ఆదుకున్నారని చెప్పి, మంత్రికి జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. కార్యకర్తలంతా ఒక్కతాటిపైకి వచ్చి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతం అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు కుట్రలు చేస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలన్నారు. వచ్చే ఏడాది ఐటీ పార్క్ వద్దకు బస్సులో వెళ్లి ఉద్యోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హన్వాడ ఫుడ్ పార్కులో స్థానికులకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కల్లుగీత కార్పొరేషన్ ఛైర్మన్ పల్లెరవి, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణాధ్యక్షుడు శివరాజ్, కౌన్సిలర్ లతాశ్రీ, వార్డు అధ్యక్షుడు యాదయ్య, నాయకులు ఆంజనేయులు, లక్ష్మణ్, అభిరామ్, రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట:ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 17 ప్రభాతవార్త:** పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం బిజినపల్లి మండలం వెల్గొండ గ్రామానికి చెందిన కే.బాలకృష్ణ ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నాడు. బాలకృష్ణకు మంజూరైన రూ.1లక్ష ఎల్ఓసీ, నల్లవెల్లి గ్రామానికి చెందిన రిత్విక గుండె వైద్య చికిత్స నిమిత్తం మంజూరైనరూ.1.50లక్షల చెక్కు, గంగారం గ్రామానికి చెందిన భార్గవికి మంజూరైన రూ.2.50లక్షల ఎల్ఓసీ చెక్కులను బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదప్రజల అభ్యున్నతి అభివృద్ధి సంక్షేమంకోసం అహర్నిశలు కృషిచేస్తున్నారని కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను..

### అవగాహన కల్పించేందుకు 5కె రన్ చేపట్టనున్న జిల్లా కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు17 ప్రభాతవార్త :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఐ ఓటు ఫర్ సరే (నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను) అనే అంశంపై అవగాహన కల్పించేందుకు 5కె రన్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 19న ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గకేంద్రాలలో ఉదయం ఓటరు ప్రాముఖ్యతను వివరిస్తూ ఐ ఓటు ఫర్ అనే నినాదానికి ప్రచారం కల్పిస్తూ 5కె రన్ నిర్వహించాలని, 5కె రన్ కోసం పకడ్బందీ ఏర్పాట్లుచేయాలని ఇందులో పాల్గొనేందుకు సమీపగ్రామాల నుంచి యువత వచ్చే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. ఈనెల 19న ఉదయం 6 గం.లకు జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ చౌక్ నుంచి మార్కెట్ యార్డు వరకు అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ ఆధ్వర్యంలో అదేవిధంగా అలంపూర్ గాంధీచౌక్ నుండి మాంటిసోరి స్కూల్ వరకు నిర్వహించే 5కె రన్ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 5కెరన్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈరన్‌లో జిల్లాలోని యువతీ, యువకులు, మహిళలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

## ప్రగతి భవన్ ముట్టడిస్తాం..

### మహాధర్నాకు హాజరైన వక్తల పిలుపు



మాట్లాడుతున్న బిజెపి నాయకులు నాగూరావు నామోజీ

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 17 ప్రభాతవార్త :** కోటకొండ గ్రామంలో కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. 100వ రోజు దీక్షల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో మహాధర్నా నిర్వహించారు. దీనికి సభ అధ్యక్షత కె.శ్రీనివాస్ వహించారు. దీనికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు నాగూరావు నామాజీ, బి. రాము సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, పడాకుల శ్రీనివాసులు, బిజెపి జిల్లా అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ నారాయణపేట మండలం పెద్ద గ్రామమైన కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని గత 100 రోజులుగా రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. మండలాలుగా ప్రకటించపోతే మీ సీటు కనుమరుగవుతుందని అన్నారు. ఇప్పటికే మీ పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉంది. ఎమ్మెల్యే ఎస్ఆర్ రాజేందర్‌రెడ్డి అనుకుంటే నారాయణపేట నియోజకవర్గంలో కోటకొండ, గార్లపాడు, కానుకుర్తి మూడు మండలాలను ప్రకటించవచ్చన్నారు. ఇప్పటికైనా అన్ని అర్హతలు ఉన్న కోటకొండ, గార్లపాడును మండలాలుగా ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో కోటకొండ, గార్లపాడు మండల సాధన ఉద్యమ ప్రజానీకాన్ని కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమాన్ని కూడా చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో గార్లపాడు మండల సాధన సమితి కన్వీనర్ రామునాయక్, వెంకట్రాంరెడ్డి, ప్రజాపంథా జిల్లా నాయకులు సలీం, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బలరాం, గ్రామ సర్పంచ్ జయలక్ష్మి, ఎంపిటిసిలు అనసూయ, కె. సునిత, అభంగాపూర్ ఎంపిటిసి నర్సింలు, రఘువీర్ యాదవ్, సదిశివరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఓంప్రకాష్ టిడిపి, సత్యనారాయణ, సత్యయాదవ్, బొదిగలి శ్రీనివాస్ బీఎస్పీ, మండల కో కన్వీనర్ కె.కాశినాథ్, బి.యాదగిరి, ఎడ్లరాజు, చెన్నప్ప యాదవ్, ప్రభంజన్‌రావు, సకా ప్రవీణ్, మాల బాలప్ప, దస్తప్ప, చెన్నారెడ్డి, నారాయణ, రాజు, అంజి, సుభాన్‌రెడ్డి, వేపూర్ రవి, వెంకట్‌రాములు, హాజి, బి. నరసింహులు, నారాయణ ప్రతాప్, ప్రశాంత్, నర్సింలు, రామకృష్ణ, రాము, లాలుప్రసాద్, సుధాకర్, బాలకృష్ణలతో పాటు సలీం, హాజి, చెన్నారెడ్డి, అంజి, కొంగరి రాములు, సాయి, బోర హనుమంతు, రాములు, కాశప్ప పాల్గొన్నారు.

## కోయిలకొండకు త్వరలోనే సాగునీరు:ఎమ్మెల్యే



చెక్‌డ్యాములను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

**కోయిల్‌కొండ, ఆగస్టు 17 ప్రభాతవార్త :** పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా కోయిల్‌కొండ మండలానికి త్వరలోనే సాగునీరు అందించబోతున్నామని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లింగాల్‌చేడ్, మోదీపూర్ గ్రామాలలో నూతనంగా నిర్మించిన చెక్‌డ్యాములను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరివెన రిజర్వాయర్ ద్వారా మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి బీడు భూములను సాగు భూములుగా మారుస్తానని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశంలో మరెక్కడా – మిగతా2లో..

## ముంపు గ్రామాలుగా ప్రకటించాలి:ఎమ్మెల్యే చిట్టెం



సెక్రెటరీకి వినతి పత్రం సమర్పిస్తున్న ఎమ్మెల్యే

**మక్తల్, ఆగస్టు17 ప్రభాతవార్త:** డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ (పునరావాస/పునర్నిర్మాణం) రజత్‌కుమార్‌ను కలిసి నేరడుగాం, భూత్పూర్ ముంపు గ్రామాల సమస్యలను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి వివరించారు. సానుకూలంగా స్పందించిన సెక్రెటరీ అతి త్వరలో నోటిఫికేషన్ వేస్తామని ముంపు గ్రామాల సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నేరెడుగాం గ్రామ సర్పంచ్ అశోక్‌గౌడ్, ఎంపిటిసి ఎల్లారెడ్డి, భూత్పూర్ గ్రామ సర్పంచ్ కుర్వ హన్మంతు, రెండు గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కులవృత్తులలో పూర్వ వైభోగం..!

**బిసి కుల వృత్తులకు 1 లక్ష రూపాయలు అందించి అండగా నిలిచిన నాయకుడు సీఎం కెసిఆర్**

**బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి



బిసిబంధు లబ్దిదారులకు చెక్కులను అందజేసిన దృశ్యం

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 17 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల నియోజకవర్గంలోని గద్వాల టౌన్‌కు సంబంధించిన బిసి కులవృత్తుల వారికి 1 లక్ష రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే, ఛైర్మన్ చేతుల మీదుగా మొదటి విడతలో గద్వాల టౌన్‌లోని బిసి కులవృత్తుల వారికి 76 మందికి లక్ష రూపాయల చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడు, ఎప్పుడు లేని విధంగా ఏ ప్రభుత్వాలు కూడా ఇలాంటి ఆలోచన చేయలేదు. బడుగు, బలహీన వర్గాల సాదక బాధలు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అన్ని మతాలు, కులాలను గౌరవిస్తూ వారు కూడా ఆర్థికంగా ఎదగాలని అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కెసిఆర్ అన్నారు. గత ప్రభుత్వాలు కేవలం బిసిలను బలహీన వర్గాల వారిని ఓట్లు వేసే యంత్రాలుగానే ఉపయోగించుకోడం జరిగింది. కాని నేడు తెలంగాణ సీఎం కెసిఆర్ కులాలకు గౌరవస్తూ వారి కుల వృత్తులను పూర్వ వైభోగం వచ్చే విధంగా ఋషి చేయడం జరుగుతుంది. మత్స్యకారులకు చాపలు, మోటార్ వాహనాలు పంపిణీ చేశారు. చేనేత కార్మికులకు అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలుచేసి చేనేత కార్మికులు మరణిస్తే వారి కుటుంబానికి చేనేత భీమా ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం తరపున అందించడం జరుగుతుంది. కల్లుగీత కార్మికులకు అనేకమైన సంక్షేమ పథకాలు పెట్టడం జరిగింది. వారికి పింఛన్లు ఇచ్చామని, గొల్ల, కురుమ సోదరులకు ఉచితంగా గొర్రెలపంపిణీ చేయడం జరుగుతుంది. సీఎం కెసిఆర్ పాలనలో స్వర్ణయుగం అన్నారు. సమైక్య పాలనలో విధ్వంసం నేడు వికాసం అని గుర్తు చేశారు. అభివృద్ధి సంక్షేమ పథకాలలో దేశంలోనే రాష్ట్ర మొదటి స్థానంలో ఉంది. అనేకమైన సంక్షేమ పథకాలను సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టి పార్టీలకతీతంగా తెలంగాణ రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు సంక్షేమ ఫలాలు అందేవిధంగా ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా లబ్దిదారులు లబ్దిపొందే విధంగా కృషి చేస్తున్న ఏకైక నాయకుడు కెసిఆర్ అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఛైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ నేతృత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు గతంలో ఏ ప్రభుత్వంలో కూడా అమలు కాలేదు. సీఎం కెసిఆర్ పేద ప్రజలకోసం అనేకమైన సంక్షేమ పథకాలు ప్రవేశెట్టి వాటిని అమలు చేసి ప్రతి పేదవాడు లబ్దిపొందే విధంగా కృషి చేయడం జరుగుతుంది. గద్వాల పట్టణాభివృద్ధి కొరకు ఎమ్మెల్యే సీఎం కెసిఆర్‌తో మంత్రి కెటిఆర్ సహకారంతో ఎంతో అభివృద్ధి చేయడం జరిగింది. ప్రతి వార్డులోని సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, పల్లె ప్రకృతివనం, వైకుంఠధామాలు, మున్సిపాల్టి అభివృద్ధి కోసం ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మరింత అభివృద్ధి చెందే విధంగా రాష్ట్రంలోనే నంబర్‌వన్ స్థానంలో గద్వాల పట్టణాన్ని ఎమ్మెల్యే సహకారంతో తీర్చిదిద్దామని తెలిపారు. బిసికుల వృత్తుల లబ్దిదారులకు మొదటి విడతలో రానివారికి రెండో విడుదల రావడం జరుగుతుంది. ఎవరూ అధైర్యపడకండని తెలిపారు. ప్రజలందరు సీఎం కెసిఆర్‌ను ఎమ్మెల్యేను మరొక్కసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, వైస్ ఛైర్మన్ బాబర్, కౌన్సిలర్లు మురళి నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, శ్రీను, శ్రీమన్నారాయణ, కృష్ణ, మహేష్, దౌలు, నరహరిగౌడ్, నాగరాజు, లక్ష్మి, అరుణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు వెంకట్‌రాములు, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోటేష్, సతీష్, నాగులయాదవ్, సుధాకర్, షుకర్, జనార్దన్‌రెడ్డి, రిజ్వాన్, జమన్‌సింగ్, రంజిత్, మోబిన్, భగీరథ, వంశి, రమేష్‌రెడ్డి, కురుమన్న, జానకిరాములు, మధు, సీతారాములు, శంకర్, పవన్‌యాదవ్, ఫయాజ్, జగదీష్, కృష్ణ, శివశంకర్, వీరేష్, శంకర్, పరశురాముడు, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు, యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

# రెండో విడత గొర్రెల పంపిణీ...

- ఎన్‌సీడీసీ రుణానికి కేంద్రం అడ్డుకాలు వేసిన రాష్ట్ర బడ్జెట్ నుంచే కేటాయించాం...
- మాట తప్పని సీఎం కేసీఆర్... రూ.6500 కోట్లతో రెండో విడత గొర్రెల పంపిణీలో 3లక్షల 87 వేల కుటుంబాలకు లబ్ధి...
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



లబ్దిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, ఆగస్టు17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రెండోవిడత గొర్రెల పంపిణీకి కేంద్రం ఎన్‌సీడీసీ రుణానికి అడ్డుకాలు వేసిన సీఎం కేసీఆర్ రాష్ట్ర బడ్జెట్ నుంచే నిధులు కేటాయించారని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. మాట తప్పని సీఎం కేసీఆర్ గొర్రెల పంపిణీకి రూ.5100 కోట్ల మంజూరు చేశారని పేర్కొన్నారు. రూ.6500కోట్లతో రెండో విడతగొర్రెల పంపిణీలో 3లక్షల87వేల కుటుంబాలకు లబ్ధిచేకూరునందని ఎమ్మెల్యే తెలిపారు. కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామంలో రెండో విడత గొర్రెల పంపిణీలో 27మందికి 20గొర్రెలు, ఒక పొడేలు చొప్పున లబ్దిదారులకు ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో 7,80,000 గొర్రె కాపరుల కుటుంబాలకు లబ్ది చేకూర్చాలనే సంకల్పంతోనే గొర్రెలపంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 98శాతం మంది మాంసాహారులే ఉన్నారని, దీంతో ఇతర రాష్ట్రాల నుంచి ప్రతిరోజు 600 ట్రక్కులలో మేకలు, గొర్రెలు దిగుమతి అయ్యేవని పేర్కొన్నారు. దీన్ని అదిగమించి తెలంగాణ స్వయం సమృద్ధి సాధించడానికి గొర్రెల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. మొదటి విడతలో ఒక్క యూనిట్‌కు సబ్సిడీని రూ.1.25లక్షల నుంచి రెండో విడతలో రూ.1,75లకు పెంచడం జరిగిందన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు భీమా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కేఎల్ఐని రూ.545 కోట్ల తో పనులు పూర్తి చేయించడం జరిగిందని, కేఎల్ఐ డీ-82 ప్రధాన కాలువ పనులు 90 శాతం పూర్తైనట్లు తెలిపారు. మిగిలిన 10 శాతం పనులు సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేసి నాగిళ్ల వరకు సాగునీరు అందిస్తామన్నారు. అనంతరం లబ్దిదారులకు గొర్రెలకు అవసరమయ్యే మందులను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, మార్కెట్ ఛైర్మన్ విజయ్‌గౌడ్, సర్పంచ్ రేణుక, జెడీ డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రీనాథ్, కోఆప్షన్ సభ్యులు రుక్నోద్దిన్, ఎంపీడీఓ ఆంజనేయులు, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## తిరగబడదాం.. తరిమికొడదాం..

- బీఆర్ఎస్‌ది అరాచక పాలన.. - రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరించారు..
- డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్‌బ్యూరో, ఆగస్టు17, ప్రభాతవార్త:** టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరిస్తూ అధికారపార్టీ ఒత్తిడికి లోనై పలు పోలీస్ స్టేషన్లలో రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు చల్లా వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఖండిస్తూ బీఆర్ఎస్ అవలంభిస్తున్న అరాచక పాలనపై 'తిరగబడదాం..తరిమికొడదాం..' అనే కార్యక్రమాన్ని ఈనెల 19న నిర్వహించనున్నట్లు మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అసెంబ్లీ సమీక్ష సమావేశానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ ఎన్నికల పరిశీలకుడిగా నియమితులైౖ రంగరాజన్ కుమార మంగళం, మహబూబ్‌నగర్ పార్లమెంట్ టీపీసీసీ ఇన్‌చార్జి జంగయ్యయాదవ్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అరాచక పాలనను, ప్రజాప్రతినిధులు అవలంభిస్తున్న వ్యతిరేఖ విధానాలను వ్యతిరేఖిస్తూ ఎల్లుండి నిర్వహించే కార్యక్రమాన్ని టీపీసీసీ నేతలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్‌కుమార్, సంజీవ్‌ముదిరాజ్, నాయకులు చంద్రకుమార్‌గౌడ్, టీపీసీసీ అధికారప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు వసంతారాఘవేంద్రరాజు, మాజీ అధ్యక్షురాలు అనితామధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి పాల్గొన్నారు.

### ఓటరు నమోదు ఎన్నికలలో ఓటరు భాగస్వామ్యంపై

# కార్యాచరణ ప్రణాళిక తయారు..

### ఈనెల 19న 5కె రన్: మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్



మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 17 ప్రభాతవార్త :** ఓటుహక్కు ప్రాధాన్యత, 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు కావడం, ఎన్నికలలో ఓటుహక్కు వినియోగించుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్పించే నిమిత్తం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 19న మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర 3 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఐఓట్ ఫర్ స్యూర్ అనే అంశంపై 5కెరన్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ తెలిపారు. 5కె రన్ ఏర్పాట్ల విషయమై గురువారం రిటర్నింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తహసిల్దార్‌లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 5కె రన్‌ను సంబంధిత రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించాలని, ఈ విషయమై వెంటనే మండల స్థాయిలో తహసిల్దార్‌లు, సంబంధిత మండలస్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించాలని, రూట్ ప్రణాళిక తయారుచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని, ఇందుకుగాను డిగ్రీ ఆపై చదివే కళాశాల విద్యార్థులు, అన్ని విద్యా సంస్థలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వారికి ఓటరు నమోదుపై, అదేవిధంగా ఓటరుగా ఎన్నికలలో పాల్గొనే విషయంపై పెద్ద ఎత్తున అవగాహన చేపట్టాలన్నారు. ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంచే విషయంపై దృష్టి సారించాలని తెలిపారు. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఇదివరకే జిల్లాలో 3అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈవిఎంల ద్వారా ప్రత్యక్షంగా ఈవిఎంలపై ఎలా ఓటువేయాలో తెలియజేస్తూ సంచార ఈవిఎం వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత ఎన్నికల్లో రాష్ట్ర సరాసరిఓటరు టర్న్ అవుట్ 73.37 ఉండని, మహబూబ్‌నగర్ జిల్లాలో 80.3 శాతం సరాసరి ఉందని, అయినప్పటికి ఈ విడత ఇంకా ఎక్కువ ఓటర్ టర్న్ అవుట్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని, పట్టణ ప్రాంతాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఇందుకుగాను పోలింగ్ కేంద్రంవారిగా జాబితాలు తీసుకుని ఓటర్ టర్నవుట్ తక్కువ ఉన్నచోట వివరాలను విశ్లేషించాలని, ముఖ్యంగా జాబితాలో చనిపోయిన ఓటర్లు, శాశ్వతంగా చిరునామా మార్చినవారు, ఒక ప్రాంతంలోని ఇంకో ప్రాంతానికి వెళ్లిపోయిన వారు, డబుల్ ఓటర్లు ఉన్నట్లయితే తొలగించాలని చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలతో పాటు, తాగునీరు, టాయిలెట్‌ల, విద్యుత్ సౌకర్యం, క్యూలైన్ల ఏర్పాటు వీటన్నింటికి సంబంధించి ఒక ప్రణాళిక రూపొందించాలని, 18 నుండి 19 సంవత్సరాల వయస్సున్న వారు ఎక్కువమంది ఓటరుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి అమ్మాయిల నమోదు పెంచేలా ప్రణాళిక ఉండాలని అన్నారు. గతంలో జనవరి 1 నాటికి మాత్రమే 18 సంవత్సరాల వయసు నిండిన వారిని ఓటరుగా నమోదు చేసే అవకాశం ఉండేదని, ఇప్పుడు అలా కాకుండా ప్రతి 3 నెలలకు ఒకసారి 18 సంవ్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చూసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని ఆయన తెలిపారు. వీరితోపాటు 80 సంవత్సరాలు దాటిన వారిపై ఓటరు నమోదు విషయంలో దృష్టి సారించాలని, జిల్లాలో ఉన్న అందరు థర్డ్ జెండర్లు ఓటరుగా నమోదయ్యేలా చూడాలని, అన్నిపోలింగ్ కేంద్రాలలో గతంలో మూడుచక్రాలసైకిళ్లు ఇవ్వడం జరిగిందని, వాటిని గుర్తించి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆయా శాఖల వారిగా పోలింగ్ సిబ్బందిజాబితా ఇదివరకే పంపించినప్పటికి మరోసారి పరిశీలించి రిటైర్ అయినవారు, బదిలీ అయిన వారిని తొలగించి కొత్తగా బదిలీ అయిన వారి వివరాలను పంపంచాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి తహసిల్దార్‌లు, ఏఆర్ఓలుగా వ్యవహరి స్తున్నందున తక్షణమే వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల రూట్‌లను తనిఖీ చే సి తుదినివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతేకాక తహసిల్దార్‌లు – మిగతా2లో..

# ఒక్కరోజే 2364 టెండర్లు..!

- నేటితో ముగియనున్న గడువు
- కిక్కిరిసిన నూతన ఐడీవోసీ
- మద్యం దుకాణాల టెండర్ల జోష్
- ఉమ్మడి జిల్లాలో గురువారానికి 4697 దరఖాస్తులు
- ఆసక్తి కనబర్చిన రియల్టర్లు, ఇతర జిల్లాల ఆశావహులు

ఉమ్మడి జిల్లాలో దరఖాస్తులకు సంబంధించిన వివరాలు..

| డివిజన్ | టెండర్లు |
|---|---|
| మహబూబ్‌నగర్ | 2132 |
| నాగర్‌కర్నూల్ | 1213 |
| జోగులాంబ గద్వాల | 693 |
| వనపర్తి | 659 |
| మొత్తం | 4697 |



మహబూబ్‌నగర్‌లో టెండర్ల దరఖాస్తుల వద్ద బారులుదీరిన మద్యం వ్యాపారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 17, ప్రభాతవార్త :** నూతన కలెక్టరేట్ భవన సముదాయం కిక్కిరిసి పోయింది. మద్యం దుకాణాలకు నేటితో చివరి రోజు కావడంతో టెండర్ దారులు, మద్యం వ్యాపారులు భారీగా తరలివచ్చారు. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 2023-25 కాలపరిమితిగానూ మద్యం దుకాణాలకు టెండర్ల గడువు నేటితో ముగియనున్నది. ఈనెల 4న టెండర్ల ప్రక్రియ ప్రారంభం కాగా శుక్రవారంతో దరఖాస్తుల ప్రక్రియ ముగియనున్నది. ప్రస్తుత గడువు 2021-23 సంవత్సరానికి సంబంధించి నవంబర్ 30తో గడువు ముగియనున్నది. ఈమేరకు నూతన మద్యందుకాణాలకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం నూతన మద్యం పాలసీకి నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో దరఖాస్తులు ప్రక్రియ మందకొడిగా సాగుతున్నది. అయితే టెండర్‌దారులు సహజంగానే చివరి రెండు తేదీల్లో ఎక్కువగా దరఖాస్తులు వేయడానికి ఆసక్తి కనబరుస్తారు. కాగా హైదరాబాద్ లాంటి ఇతర ప్రాంతాల నుంచి వచ్చి పాలమూరు జిల్లాలో టెండర్లు వేయడానికి ఆసక్తి కనబర్చడం విశేషం. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆసక్తి చూపేలా ఎక్సైజ్ అధికారులు అవగాహన కల్పించారు. రెండేండ్ల కాలపరిమితికి నిర్వహించే మద్యం దుకాణాల టెండర్లకు సంబంధించి మద్యం వ్యాపారులు చాలా ఆసక్తి కనబరుస్తారు. దరఖాస్తు వేసే వారు ముందుగానే లక్కీ నెంబర్లు, మంచి ముహూర్తాలు, మంచి రోజులు, వారాలు చూసుకొని మరీ ఫారాలు సమర్పిస్తారు. వ్యాపారం నిర్వహించాలనుకునేవారు టెండర్లు వేయాలనుకునేవారు తమ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మరీ దరఖాస్తులు సమర్పించడం విశేషం. అయిదే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గురువారానికి మొత్తం 4697 దరఖాస్తులు రాగా, ఒక్క గురువారమే 2364 దరఖాస్తులు వేయడం గమనార్హం. అయితే దరఖాస్తులు నుడు చివరి రోజు కావడంతో భారీగా టెండర్లు వేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. – మిగతా2లో..

## గ్రామ అభివృద్ధి నిధుల ఖర్చు సమాచారం ఇవ్వండి..

**వినతిపత్రం అందజేసిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు**



**ధరూర్,ఆగస్టు 17 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోతులగిద్ద గ్రామ పంచాయతీ అభివృద్ధిపై సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం నివేదిక సమాచారం ఇవ్వాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల నాయకులు కె. రామకృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి వసుంధరకు వినతి పత్రం అందజేశారు. ధరూర్ మండలంలోని కోతులగిద్ద గ్రామ పంచాయతీ అభివృద్ధిపై సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలో జరిగిన అభివృద్ధి చేసిన పనులు వివరాలను 2014 నుంచి 2023 వరకు జరిగిన సిసి రోడ్ల నిర్మాణం, మరుగుదొడ్లు , ఇంకుడు గుంతలు, వివిధ గ్రామ అభివృద్ధి నిధులు తదితర ఖర్చుల లెక్కలకు సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట నాయకులు కృష్ణ, సురేష్, వీరేష్, మల్లేష్, జమ్మన్న పాల్గొన్నారు.

## రేపు జరిగే ధర్నాను విజయవంతం చేయాలి..

**తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్**

**ఉప్పునుంతల,ఆగస్టు 17 ప్రభాతవార్త :** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రేపు 18న శనివారం హైదరాబాద్‌లో ఇందిరాపార్కు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ కోరారు. సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ అమలు చేయాలని, తక్షణమే పిఆర్‌సి కమిషన్ నియమించి, మధ్యంతర భృతిని ప్రకటించాలని, పదోన్నతులు బదిలీలు చేపట్టాలని, 317 జిఒ వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని పెండింగ్‌లో ఉన్న డిఎ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని పాఠశాలల్లో స్కావెంజర్లను నియామకం చేయాలని పండిత్, వ్యాయామ ఉపాధ్యాయులను ఉన్నతీకరించాలని, కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని, అన్ని పాఠశాలల్లో ఉచిత విద్యుత్‌ను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో జరిగే ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బాలల హక్కులు, రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన..

**వనపర్తి టౌన్ ,ఆగస్టు 17, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ తెలుగువాడ పాఠశాలలో విద్యార్థులకు బాలల హక్కులు, రక్షణ చట్టాలు అనే అంశాలపై జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ లైన్ 1098 ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీపీఎస్ నరేందర్ మాట్లాడుతూ...బాల్యవివాహాల నిషేధ చట్టం 2006 గురించి, చైల్డ్ లైన్ 1098కౌన్సిలర్ రాజేష్ కుమార్ ఫోక్సో చట్టం 2012, 1098టీమ్ సభ్యులు రవి రాజ్, చైల్డ్ లేబర్ చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.18సం.ల కంటే తక్కువ వయసు కలిగిన బాలికలకు, 21సం.లు కంటే వయసు తక్కువ కలిగిన బాలురకు బాల్య వివాహం చేయడం చట్టరీత్యా నేరం, ఇందుకు రెండుసంవత్సరాల జైలుశిక్ష,రూ.లక్ష జరిమానా విధించడం జరుగుతుందని,అందుకు సహకరించిన వారందరూ శిక్షార్హులు అని,ఫోక్సో చట్టం2012 ప్రకారం బాలలపైన ఎటువంటి లైంగిక వేధింపులకు గురి చేసిన కూడా చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. 18 సం.ల కంటే తక్కువ వయసు ఉన్న బాలబాలికలు ఎటువంటి ఇబ్బందులకు గురైన చైల్డ్ లైన్ 1098కు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ టీమ్ మెంబర్ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 5కె రన్ కార్యక్రమం విజయవంతం చేయాలి..

**అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్**



**మక్తల్,ఆగస్టు17 ప్రభాతవార్త:** మక్తల్ తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ఉదయం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల యజమానులు, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి 5కె రన్ కార్యక్రమంపై జిల్లా అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిత్తల్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మక్తల్ నియోజకవర్గం ఎన్నికల ప్రత్యేక అధికారి మయాంక్ మిత్తల్ మాట్లాడుతూ శనివారం ఉదయం6 గం.లకు 5కెరన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని,అందులో తప్పనిసరిగా పట్టణంలోని విద్యాసంస్థలు పాల్గొనాలన్నారు. నేనే ఓటు హక్కు వినియోగిస్తున్నాను అనే నినాదంతో ఈర్యాలీ నిర్వహించాలని అందుకు పట్టణంలోని అన్ని విద్యాసంస్థలు తప్పనిసరిగా పాల్గొనాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 18 ఏళ్ల నిండిన యువతీ యువకులు తప్పకుండా ఓటుహక్కును నమోదు చేసుకోవాలని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ సువర్ణరాజు,ఎంపిఓ పావని,ఎంపిడిఓ శ్రీధర్,స్థానిక ఎస్సై పర్వతాలు,విద్యాధికారి వెంకటయ్య, పట్టణంలోని హైస్కూల్ హెడ్మాస్టర్లు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కోయిలకొండకు త్వరలోనే సాగునీరు:ఎమ్మెల్యే

మొదటిపేజీ తరువాయి భాగం..

లేవన్నారు. చెక్‌డ్యాం నిర్మాణం వల్ల ఎంతోమంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, నారాయణపేట నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. రవిందర్‌రెడ్డి, ఎంపిపి శశికళ భీంరెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, మండల సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య యాదవ్, జిల్లారైతు కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు లక్ష్మి లక్ష్మినారాయణగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ఎన్నికలలో ఓటరు భాగస్వామ్యంపై కార్యాచరణ ప్రణాళిక తయారు..

మొదటి పేజీ తరువాయి భాగం...

వారి పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని, ఆర్‌ఓలు సైతం పోలింగ్ కేంద్రాలు చూడాలని, ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించి నివేదిక సమర్పించాలని చెప్పారు. హౌస్ టు హౌస్ సర్వే, ఒక ఇంట్లో ఆరుమంది కన్నా ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లోని వివరాలకు సంబంధించి ధృవపత్రాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. కొత్త ఓటరుగా నమోదైన ఓటర్ల గుర్తింపు కార్డుల ప్రింటింగ్, ఎన్నికల ఫారాల పరిష్కారంపై తహసిల్దార్‌లు దృష్టి సారించాలన్నారు. వీటితోపాటు నియోజకవర్గ స్థాయి ఎలక్షన్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను తయారు చేయాలని, నియోజకవర్గ కేంద్రంలో ప్రతివారం రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆయా తహసిల్దార్లు మాట్లాడారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్‌డిఓ యాదయ్య తదితరులు వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

## ఒక్కరోజే 2364 టెండర్లు..!

మొదటిపేజీ తరువాయి భాగం..



**మద్యం షాపుల్లో రిజర్వేషన్..** ఎస్సీ,ఎస్టీ, గౌడ కులస్తులకు కేటాయించిన షాపుల్లో మాత్రం ఆ కేటగిరీలకు చెందిన వారే దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ఎస్టీలకు 5శాతం, ఎస్సీలకు 10శాతం, గౌడ్లకు 15శాతం చొప్పున రిజర్వేషన్ అమలు చేస్తూ గతంలో ఉత్తుర్వులు కూడా ఇవ్వడం జరిగింది. వారు దరఖాస్తుతోపాటు కుల ధ్రువీకరణ పత్రం జత చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా మ హబూబ్‌నగర్‌లో ఎస్టీలకు 3షాపులు, ఎస్సీలకు 10షాపులు, గౌడ్లకు 14 షాపులు కేటాయించారు. మహబూబ్‌నగర్‌లోని నూతన కలెక్టరేట్ కార్యాలయంలో ఎక్సైజ్ శాఖ అధికారులు దరఖాస్తు ఫారాలు స్వీకరిస్తున్నారు.

# కళ్యాణ ఘడియలు.. ప్రారంభం..!

- మోగనున్న కళ్యాణవీణ
- డిసెంబరు 31 వరకు 53 దివ్యముహూర్తాలు
- దుకాణాలలో పెళ్ళిళ్ళ సందడి ప్రారంభం
- ఫంక్షన్‌హాళ్ళు,కళ్యాణమండపాలు బుకింగ్..



**దేవరకద్ర,ఆగస్టు 17 ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కళ్యాణ ఘడియలు.. ప్రారంభం కానున్నాయి.ఈ నెల 19 నుండి కళ్యాణవీణ మోగనుంది.డిసెంబరు 31 వరకు ఈ దివ్యముహూర్తాలు ఉన్నాయి.ఈ 4 నెలల్లో దాదాపు 53 మంచి రోజులు ఉన్నాయని పురోహితులు చెబుతున్నారు.ఆషాఢం,అధికమాసంలతో 2 నెలల పాటు శుభముహూర్తాలకు బ్రేక్‌పడింది.ఈ క్రమంలో ఈ నెలలో మంచి ముహూర్తాలు ప్రారంభం అవుతుండటంతో భాజాభజంత్రీలు మోగనున్నాయి.దీంతో ప్రతి ఒక్కరూ పెళ్ళిళ్లు,పుట్టుపంచె,చీరలు, గృహప్రవేశాలు,పుట్టు వెంట్రుకలు తీయడం తదితర శుభకార్యాలు నిర్వహించుకోవడానికి ముహూర్తాలు పెట్టుకొనే పనిలో నిమగ్నమయ్యారు.ఈ క్రమంలో శుభకార్యాలకు తెరలేవనుంది.దీంతో వివిధ వివాహ వస్తువుల దుకాణాలలో జనసందడి ప్రారంభమయింది. ఇది వరకే కళ్యాణమండపాలు బుక్ అయ్యాయి.పురోహితులు, ఫోటోగ్రాఫర్లు,కేటరింగ్,డెకరేషన్,బ్యూటిపార్లర్,ట్రావెల్స్,నూతన వస్త్రాలు కుట్టేందుకు టైలర్స్,బ్యాండ్,సన్నాయి మేళాల నిర్వహకులకు గిరాకి పెరిగింది.దీంతో వారికి ఉపాధి దొరికినట్లైంది.

**ఫంక్షన్‌హాళ్ళు బుకింగ్..** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కళ్యాణఘడియలు ప్రారంభం అవుతుండటంతో ఆయా ప్రాంతాలలోని ఫంక్షన్‌హాల్లు, కళ్యాణమండపాలు బుకింగ్ అయ్యాయి.జిల్లా వ్యాప్తంగా దాదాపు వెయ్యికిపైగా ఫంక్షన్‌హాల్లు,కళ్యాణమండపాలు ఉన్నాయి.అయితే ఇవన్నీ బుక్ అయినట్లు వాటి నిర్వహకులు చెబుతున్నారు.చిన్న పెండ్లి మండపాలకు అద్దె వేలల్లో ఉంటే,ఫంక్షన్‌హాళ్ళకు,ఏసి ఫంక్షన్ హాళ్ళకు ధర లక్షల్లో పలుకుతుంది.అలాగే పెళ్ళిళ్లలో భోజనాలది పెద్ద సమస్య,అయితే వివాహ విందులలో రకరకాల వంటకాలు, భిన్న రుచులు అందించేలా పెళ్ళిళ్ళ నిర్వహకులు ప్రణాళికలను రూపొందించుకొంటున్నారు.ఫంక్షన్‌హాల్లు,మండపాల అలంకరణ సినిమా సెట్టింగ్‌లను తలపించేలా అలంకరిస్తున్నారు.దీనికి లక్షల్లో కూడ ఖర్చుపెట్టడానికి వెనుకాడటం లేదు.అలాగే శుభకార్యాలను లైవ్ ప్రోగ్రాం చేసేందుకు చాలా మంది ఇష్టపడుతున్నారు.హైద్రా బాద్,కర్నూల్ తదితర ప్రాంతాలనుండి వివిధ రకాల పూలను తెప్పించి డెకరేషన్ చేస్తున్నారు. ఇదివరకే వస్త్రాలు,బంగారు ఆభరణాల కొనుగోళ్ళతో ఆయా మార్కెట్లు సందడిగా కనిపిస్తున్నాయి.

**మంచి మూహూర్తాలు ఇవే..**

ఈనెలలో 18నుండి మంచిముహూర్తాలు ప్రారంభం అవుతున్నాయి. ఆగస్టు నెలలో18, 19,20,22,24,26,29,30,31 మంచి ముహూర్తాలు ఉన్నాయి.అలాగే సెప్టెంబరులో 1,2,3,6,7,8, అక్టోబరులో 18,19,20,21,22,24,25,26,27,31,నవంబరులో 1,2, 8,9,16,17,18,19,22,23,24,25,28,29,డిసెంబరులో 3,5, 6,7,8,14,15,16,17,19,20,24,31 తేదీలలో ముహూర్తాలు ఉన్నట్లు పురోహితులు అంటున్నారు.ఆయా తేదీలలో వివహాలు,వివిధశుభకార్యాలు నిర్వహించుకోవడానికిసన్నాహాలు చేస్తున్నారు.

**మంచి మహూర్తాల్లో వివాహాలు ఆయుష్షును పెంచుతాయి:**



మంచి మహూర్తాలలో వివాహాలు చేసుకోవడం వల్ల ఆయుష్షు పెరుగుతుంది.అంతేగాకుండా అంతా మంచే జరుగుతుంది.వివాహం మధురమైన ఘట్టం.అందుకే మంచి మూహూర్తాలలోనే వివాహాలు, శుభకార్యాలు చేయాలి. అప్పుడే అదృష్టం కలిసివస్తుంది.ఏ సమస్యలు రాకుండా ఉంటాయి. సౌభాగ్య కరమైన ఐదవతనం కలకాలం నిలుస్తుంది. లేకుంటే కష్టాలు తప్పవు.

మఠం సురేశ్‌స్వామి,పురోహితుడు గోపన్‌పల్లి

# నిర్లక్ష్యం నీడలో సంక్షేమ హాస్టళ్లు..

**- ఎస్ఎఫ్ఐ సమరభేరి జీపు యాత్రను ప్రారంభించిన రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్**



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్

**అమరచింత,ఆగస్టు 17, ప్రభాతవార్త:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టళ్లో సంరక్షణ ప్రభుత్వ విద్యా పరిరక్షణకై సమరభేరి జీపు యాత్రను అమరచింత మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌ను ప్రభుత్వ విద్యారంగానికి పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం విద్యారంగంపై ప్రచార ఆర్భాటమే తప్ప ఆచరణలో శూన్యం అన్నారు. అమరచింత మండల కేంద్రంలో ఎస్సీ సంక్షేమ హాస్టల్లో నీటి లీకేజీ, ప్రహరీ గోడ నిర్మించాలని, ఫిబ్రవరి నుంచి పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మన ఊరు మన బడి పథకాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అమరచింతలో జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల చాలా మంది విద్యార్థులు వనపర్తి , మహబూబ్ నగర్ జిల్లాలకు టెన్త్ పాస్ అయిన విద్యార్థులపై తరగతి కోసం వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, వెంటనే జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ హాస్టల్లో కంపౌండ్ వాల్ లేక హాస్టల్లో లోపలికి పాములు వస్తున్న పరిస్థితి ఉంది. వెంటనే అధికారులు స్పందించి కంపౌండ్ వాల్ కట్టించాలని డిమాండ్ చేశారు. ఈ యాత్ర అమరచింత నుండి ఆత్మకూరుకు చేరడం జరిగింది. ఆత్మకూరు డిగ్రీ కళాశాలలు జూనియర్ కళాశాల అనంతరం విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. వాటి సమస్యల పరిష్కారం కోసమే పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. ఆది, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ, జిల్లా కమిటీ సభ్యులు కుమార్, నాయకులు మల్లేష్, వంశీ, ఈశ్వర్, ప్రసాద్, వినయ్, మహేష్, రమేష్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం..

**- తహసీల్దార్ కార్యాలయం ముందు బీజేపీ ధర్నా**



అమరచింత మండల తహసీల్దార్‌కు
వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

**అమరచింత,ఆగస్టు17,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మేర్వ రాజు, బీజేపీ పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం అమరచింత మండల తహసీల్దార్ కార్యాలయం ముందు బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని హామీ ఇచ్చిన ఇప్పటి వరకు దళితులకు భూమి పంచకుండా దళితులను మోసం చేయడానికి దళిత బంధు ఏర్పాటు చేసి దళితులను మరోసారి మోసం చేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వారు విమర్శించారు. ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పిన ఇప్పటి వరకు మక్తల్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు పావుల వడ్డీకే రుణాలు ఇవ్వాలని, నిరుద్యోగులకు 3000 మృతి ఇవ్వాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల బీజేపీ రూరల్ అధ్యక్షులు కురువ హరీష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నరాల నారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, బురుజు భీమిరెడ్డి, రఘురాం రెడ్డి, జగన్నాథం, వినోద్ కుమార్, లింగారెడ్డి, భరతసింహారెడ్డి, మన్యపురెడ్డి, అనిల్‌కుమార్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతులు చేసిన ఖిల్లా రింగ్‌బాల్ టీం సభ్యులు



రోడ్డు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

**జల్లాఘణపురం,ఆగస్టు17,ప్రభాతవార్త:** వర్షాలకు దెబ్బతిన్న రోడ్డు ఘణపురంనుండి వనపర్తికి వెళ్లే రహదారి సబ్‌స్టేషన్ నుండి పెట్రోల్ బంక్ వరకు వెళ్లేరోడ్డు ఇటీవల కురిసినవర్షాలకు భారీగా గుంతలు పడి వాహనదారులు రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న జల్లా రింగ్‌బాల్ టీమ్ సభ్యులు పాలవాది రాజు , విక్రమ్ , గొడుగు సత్యం గురువారం సంబంధిత అధికారులకు ఆర్‌అండ్‌బి అధికారులకు వివరించగా వారు సత్వరమే స్పందించి తాత్కాలిక పనుల కోసం జేసీబీని పంపగా దగ్గర ఉండి జల్లా రింగ్ బాల్ టీమ్ సభ్యులు రోడ్డు పనులను తాత్కాలికంగా బాగు చేయించారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ మాట్లాడుతూ... గత కొంత కాలంగా ఈ బీటీ రోడ్డు వర్షాలకు పూర్తిగా దెబ్బతింది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంబంధిత అధికారులు ఎవ్వరు పట్టించుకోవడం లేదు. మారింగ్ బాల్ టీమ్ సభ్యులు స్థానిక మండల ఆర్ అండ్‌బి అధికారులు దానయ్యకు సమాచారం ఇచ్చిన వెంటనే మరమ్మతుల నిమిత్తం జేసీబీని పంపించారు. ప్రస్తుతానికి తాత్కాలికంగా రోడ్డును సరి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ కార్మిక శాఖ అధ్యక్షులు విక్రమ్ గ్రామ కార్యదర్శి రవితేజ , జల్లా రింగ్‌బాల్ సభ్యులు పాలవాది రాజు , దీర్ఘాయువు గ్రామ ఉప సర్పంచ్ యాదయ్య, మార్కెట్ కమిటీ జిల్లా డైరెక్టర్ గొడుగు సత్యం, శతాయువు కుమ్మరి పెద్ద కృష్ణ, రాజు , గిరి , చిరాయువు, బురాన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### నూతన దేవాలయంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**కెటిదొడ్డి,ఆగస్టు 17 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల కేంద్రం నూతన దేవాలయంలో వేద పండితులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేను ఆహ్వానించారు. శ్రీ లక్ష్మి నరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట చేతుల మీదుగా ప్రతిష్ట చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కెటిదొడ్డి మండల పరిధిలోని ఉమిత్యాల గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ పైకప్పు నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఉమిత్యాల గ్రామస్తులు, నాయకులు ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రావణమాసం ప్రారంభ రోజు శ్రీలక్ష్మి నరసింహస్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఆ దేవుడు నరసింహస్వామి నాకు కలిగించిన ఈ అదృష్టం, భాగ్యం లక్ష్మినరసింహస్వామి ఆశీస్సులుగా భావించడం జరుగుతుందని తెలిపారు. శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలందరికి అన్ని విధాలుగా రైతులు అభివృద్ధి చెంది చెందాలని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మనస్పూర్తిగా స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. హిందూ ధర్మాన్ని కాపాడాలని గ్రామంలో దేవాలయంలో ఉండడం వల్ల ప్రజలలో భక్తి శ్రద్ధలతో దేవుని పూజించడం వల్ల శాంతి నెలకొల్పే గ్రామంలో అందరు కలిసి మెలిసి ఉండాలని గ్రామ అభివృద్ధికి ప్రతిఒక్కరు తోడ్పాటు కావాలని ఆ దైవానుగ్రహంతో రాష్ట్రం, గద్వాల నియోజకవర్గం, కెటిదొడ్డి మండలం అభివృద్ధి చెందాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి రాజశేఖర్, వైస్ ఎంపిపి రామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు హనుమంతు, మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుంద, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్‌రావు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్దకల్ దేవాలయాన్ని దర్శించుకున్న ఎస్సై



**మల్దకల్,ఆగస్టు17 ప్రభాతవార్త:** ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని గురువారం మల్దకల్ ఎస్సై కళ్యాణ్‌కుమార్ దంపతులు సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి శేషవస్త్రంతో ఎస్సై దంపతులను పట్వారి అరవిందరావు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో అర్చకులు రవి, చంద్రశేఖర్‌రావు తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ..



**ఉప్పునుంతల,ఆగస్టు 17 ప్రభాతవార్త :** మండలంలోని తాడూరు, అయ్యవారిపల్లి గ్రామాల్లో ఉన్న పాఠశాలలను గురువారం అచ్చంపేట ఆర్డీఓ గోపిరాంనాయక్ పరిశీలించారు.వచ్చే ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలకు అనువుగా ఉన్నాయా లేదా కరెంటు వసతి, భవనాలు ఏ స్థితిలో ఉన్నాయని ఆర్డీఓ ఆరా తీశారు. ఆర్డీఓ గోపిరాం నాయక్‌తో పాటు స్థానిక తహసిల్దార్ శైలేంద్ర కుమార్, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజేష్‌రెడ్డి, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొల్గర పాఠశాల సందర్శన..



**ఉప్పునుంతల,ఆగస్టు 17 ప్రభాతవార్త :** మండలంలోని మొల్గర ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు సందర్శించారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించాలని సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు.అనంతరం పెద్దాపూర్,మొల్గర తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఎంపిడిఓ లక్ష్మణ్‌రావుతో పాటు ఇజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ ఉమాపతిచారి, పంచాయతీ కార్యదర్శి మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మశయ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ కన్వెన్షన్‌లో పాల్గొన్న టీపీసీసీ మహిళా కార్యదర్శి కాటమోని తిరుపతమ్మ గౌడ్

**వనపర్తి టౌన్,ఆగస్టు17,ప్రభాతవార్త:** భారతీయ మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు నెట్టా డిసౌజ అధ్యక్షత ఉజ్వల్ భారత్‌కి ప్రతిజ్ఞపేరుతో ఢిల్లీలోని తాలకతోర స్టేడియంలో జరుగుతున్న మహిళ కాంగ్రెస్ కన్వెన్షన్‌లో టీపీసీసీ మహిళలకార్యదర్శి కాటమోని తిరుపతమ్మగౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే , ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ హాజరయ్యా రు.అన్ని రాష్ట్రాల నుండి మహిళా కాంగ్రెస్ నాయ కురాలు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు స్టీల్‌గ్లాసుల వితరణ



**మక్తల్,ఆగస్టు 17 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థులకు పౌష్టికాహారంలో భాగంగా అందజేస్తున్న రాగిజావ తాగడానికి మక్తల్ మండలం, కర్ని కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాల అనుగొండలో చదువుతున్న 100 మంది విద్యార్థులకు స్టీల్‌గ్లాస్‌లను బి.బస్వరాజ్ వారి భార్య కి.శే.బి.అన్నపూర్ణ జ్ఞాపకార్థం అనుగొండ గ్రామ సర్పంచ్ గడ్డం రమేష్‌ల సమక్షంలో పాఠశాల హెచ్ఎం డి.వెంకటేష్‌కు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో బలిజ వీరన్న, ఎస్ఎంసి ఛైర్మన్ ఎం. లక్ష్మణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడికి ఘన నివాళి..



**వనపర్తి టౌన్ ,ఆగస్టు 17, ప్రభాతవార్త:** వనపర్తి మండల పరిధిలోని కడుకుంట్ల గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ సోదరుడు సాయి అకాలంగా మరణించడంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సూచన మేరకు వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి పూలమాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పి ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా శిక్షణ కార్యక్రమాల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, వనపర్తి మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం , సింగిల్‌విండో అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, వనపర్తి పట్టణ మైనార్టీ అధ్యక్షుడు జోహెబ్, వనపర్తి పట్టణ యువత అధ్యక్షుడు సూర్యవంశం గిరి, మార్కెట్ డైరెక్టర్ యుగంధర్‌రెడ్డి, వనపర్తి మండల యువజన అధ్యక్షుడు చిట్యాల రాము, బీసీ సెల్ అధ్యక్షులు పుష్పక్ యాదవ్ , మోహన్ యాదవ్, సోషల్ మీడియా ఉపాధ్యక్షులు మంద రాము, అనుపరి రాము , క్రాంతి కుమార్ సర్పంచ్, ఎంపీటీసీ, సీనియర్ నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొని నివాళులర్పించారు.

సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమక్షంలో

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరికలు



పార్టీలో చేరిన నాయకులతో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటి పరిధిలోని 7వ వార్డుకు చెందిన 50 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డిరాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగిన కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేస్తుందని, కాంగ్రెస్‌తోనే అభివృద్ధి పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నాడు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరిస్తున్నారని, గతంలో కాంగ్రెస్ చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, బడుగు, బలహీన పేద వర్గాలకు అందడం మీరందరు చూశారని, తెలంగాణ ఇచ్చిందని, కోటి ఆశలతో రాష్ట్రాన్ని సాధించుకుంటే తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతుందన్నారు. దొరల పాలనకు స్వస్తి పలికి ప్రజాస్వామ్య పాలనను రక్షించుకుందామన్నారు. పార్టీలో చేరిన వారురుఖీస్సీ, నవ్య, అనిత, సుగుణ, శిరిష, కీర్తి, వరలక్ష్మి, లలిత, సల్మా, పార్వతమ్మ, బుజ్జమ్మ, రేణుక, అండాలుతదితరులు ఉన్నారు. కార్యక్రమంలో రాంనుంతల మాజీ సర్పంచ్‌శ్రీరాములు, కాంగ్రెస్ నాయులు అనిల్‌గౌడ్, సైదులుయాదవ్, శ్రీపతి రాజు, ఆవగణేష్, శేఖర్, హసన్, కొండలయాదవ్, శివగౌడ్, రాహుల్ నాయక్, భాస్కర్‌నాయక్, మహేష్, రాథోడ్, మల్లేష్, రాము, భరత్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## గృహలక్ష్మి లబ్ధిదారుల ధరఖాస్తుల పరిశీలన



లబ్ధిదారుల ఇండ్ల స్థల పరిశీలన చేస్తున్న దృశ్యం

**వెల్దండ, ఆగస్టు 17 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికై లబ్దిదారుల నుంచి ధరఖాస్తులను తీసుకుంటామని ప్రకటించడంతో ఇటీవల తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయాల్లో లబ్ది దారుల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. గురువారం లబ్దిదారులకు అందించిన ధరఖాస్తులను ఎంపీడీఓ శ్రీనివాస్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో గృహలక్ష్మి ధరఖాస్తు చేసుకున్న లబ్దిదా రుల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల పరిధిలో 3169 మంది లబ్దిదారులు ధరఖాస్తులు చేసుకున్నారని, ఆ ధరఖాస్తులను పరిశీలిస్తున్నామన్నారు. అర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం విడతల వారిగాడబుల్‌బెడ్‌రూం ఇండ్ల సహాయాన్ని అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సునిత, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## ఆలయాల అభివృద్ధికి చేయూత



చెక్కు అందజేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**వెల్దండ, ఆగస్టు17 ప్రభాతవార్త:** ఆలయాలాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించి అభివృద్ధి పరుస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండలం కొట్ర, బండోనిపల్లి గ్రామాల్లోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయం, పోచమ్మ, ఈదమ్మ ఆలయాలను గురువారం సందర్శించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణానికి రూ.1,20లక్షలు, పోచమ్మ, ఈదమ్మ ఆలయాలాభివృద్ధికి రూ.1లక్ష చెక్కును నిర్వాహకులకు అందించారు. కొట్ర గ్రామానికి చెందిన ఉడుతల అల్లాజీ ఇల్లు ఇటీవల కూలిపోవడంతో అల్లాజీని పరామర్శించి కుటుంబానికి అండగా నిలిచి ఇంటి నిర్మాణానికి సహకరిస్తానన్నారు. బండోనిపల్లి గ్రామానికి చెందిన మహేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. మహేష్‌ను పరామర్శించి కుటుంబానికి అండగా నిలుస్తానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు, మాజీ ఎంపీటీసీ కడారికృష్ణయ్య, ఆలయ కమిటీ సభ్యులు అల్లాజీ, వెంకటయ్య, హుస్సేన్, శ్రీను, సత్యం, మాజీఎంపీటీసీ శంకరయ్య, వార్డు సభ్యులుగోవర్ధన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డిరెడ్డితోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

## విద్యాభివృద్ధికి ఆర్థిక సహాయం అందజేత



**కల్వకుర్తి, ఆగస్టు17 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం లింగసానిపల్లి గ్రామానికి చెందిన ఆవుల లావణ్య ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సీటు సాధించింది. వసతి గృహానికి డబ్బులు చెల్లించడానికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన లావణ్య విద్యాభివృద్ధికి రూ.15 వేలను సమకూర్చారు. గురువారం ఉప్పల ట్రస్ట్ సభ్యులు ఉప్పల వెంకటేష్ సమకూర్చిన రూ.15వేల ఆర్థిక సహాయాన్ని లావణ్య కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దారమోని గణేష్, రమేష్ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ



నివాళులర్పిస్తున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డి

**వనపర్తి టౌన్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** కడుకుంట్ల గ్రామ యువకుడు సాయి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డి కడుకుంట్ల గ్రామానికి వెళ్లి మృతునికి పూలమాలతో నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యుల ఆర్థిక అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.

## అతిథి అధ్యాపకుల పోస్టులకు ధరఖాస్తుల ఆహ్వానం

**వెల్దండ, ఆగస్టు17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో వివిధ సబ్జెక్టులకై అతిథి అధ్యాపకుల పోస్టులకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ పుష్పలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీజీటీ కామర్స్, పీజీటీ తెలుగు, టీజీటీ హిందీ లో ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు ఈ నెల19వ తేదీ సాయంత్రం వరకు ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. 21న డెమోతరగతి తీసుకోబడు తుందని, పీజీలోసంబంధిత సబ్జెక్టుతోపాటు బీఈడీ కలిగి ఉండాలన్నారు. ఉపాధ్యాయులకు డిగ్రీతో పాటు బిఈడీ పూర్తి చేసిన వారు అర్హులన్నారు.

# కేజీ టు పీజీ ఉచిత విద్య హామీ ఏమైంది?

- ◆ దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఎక్కడ?
- ◆ నిరుద్యోగ భృతి రూ.3016 ఊసేలేదు
- ◆ గడప గడపకు యువజన కాంగ్రెస్ కార్యక్రమం
- ◆ వనపర్తి అసెంబ్లీ ఎన్నికల బరిలో నేనే ఉంటా
- ◆ కాంగ్రెస్ యువజన రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి

**వనపర్తి టౌన్, ఆగస్టు17, ప్రభాతవార్త:** బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉంచిన కేజీ టు పీజీ ఉచిత విద్య హామీ ఏమైందని, నిరుద్యోగ భృతిపై నేటికి ఊసే ఎత్తడం లేదని, తెలంగాణలో ప్రతి నిరుద్యోగికి రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష 60వేలు అప్పు ఉందని కాంగ్రెస్ యువజన రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి పేర్కొన్నారు. దళితులకు మూడెకరాల భూమి ప్రకటించి కేసీఆర్ గడిచిన పదేళ్లలో ఎంతమంది దళితులకు పంచారని ఆయన ప్రశ్నించారు. వనపర్తి నియోజకవర్గంలో గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఈనెల9న యూత్ ఫార్మేషన్‌డేపురస్కరించుకుని వనపర్తి నియోజక వర్గంలో నేటి నుండి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని యువకులు, నిరుద్యోగులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏమేం చేస్తామన్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లామని అంశాలపై ప్రజల్లోకి వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. నిరుపేదలకు రూ.500లకే సిలిండర్ పంపిణీ కార్యక్రమాన్ని ఇప్పటికే రాజస్థాన్ రాష్ట్రంలో కొనసాగుతుందని, కర్ణాటకలో మహిళలకు ఉచిత బస్ రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ఇదే క్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి పదేళ్లయిన ఇచ్చిన హామీలను మరిచి నిరుద్యోగ భృతి, ఉద్యోగ కల్పన వంటి వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని ఆయన అన్నారు. నేడు బీఆర్‌ఎస్ పార్టీ అభివృద్ధి మంత్రంతో అవినీతికి పాల్పడుతుందని ఆయన విమర్శించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో వనపర్తి నియోజకవర్గంలో నేనే ఎన్నికల బరిలో నిలుస్తానని ఆయన వెల్లడించారు. త్వరలోనియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ యువజన కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఏదేమైనా కాంగ్రెస్‌పార్టీ అధిష్టాన నిర్ణయానికి అందరం కట్టుబడి ఉంటామని రాహుల్ గాంధీ అజెండానే అందరి ఎజెండాగాపని చేస్తామని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేసిన మోసాల పట్ల ఆయన మండిపడ్డారు. ప్రతి సంవత్సరం 2 కోట్లఉద్యోగాలను భర్తీ చేస్తామని నిరుద్యోగులను ప్రధాని మోడీ బూటకపు హామీ ఇచ్చి మోసం చేశారని ఆయన మండిపడ్డారు. నిజామాబాద్ పసుపు బోర్డుఏర్పాటు ఏమైనట్లని ఆయన ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షులు శంకర్ ప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, యువజన సంఘం నాయకులు చంద్రమోళి, వాల్యా నాయక్, పాండు, విష్ణువర్ధన్‌రెడ్డి, యువజన నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ యువజన రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి



బీఆర్‌ఎస్, బీజేపీ ప్రమాణాల వైఫల్యాల పబ్లిక్ ఛార్జీషీట్ కరపత్రాలను విడుదల చేస్తున్న శివసేనారెడ్డి

## కల్వకుర్తి-ఎల్లికల్ ప్రధాన రోడ్డుపై కల్వర్టు నిర్మాణం చేపట్టాలి

- కాంగ్రెస్ నాయకుల డిమాండ్

**కల్వకుర్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త:** కల్వకుర్తి నుంచి ఎల్లికల్ వెళ్లే ప్రధాన రహదారిపై భారీగా మురుగునీరు ప్రవహిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం, స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం బాధకరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి మున్సిపాలిటికి ప్రధాన రహదారి అయిన ఎల్లికల్ రోడ్డు వద్ద పారుతున్న మురుగునీటిని కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇక్కడ ఎన్నో సంవత్సరాల నుంచి కల్వర్టును నిర్మించాలని సూచిస్తున్న స్థానిక నాయకులు అడ్డుకోవడం, వారికి అధికార పార్టీ నాయకులు సహకరించడంతో కల్వర్టు నిర్మాణం చేపట్టలేకపోతున్నామన్నారు. కల్వర్టు నిర్మాణం చేపట్టి ప్రయాణీకుల ఇక్కట్లు తొలగించాలన్నారు. అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణం చేపట్టకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు.



ప్రధాన రహదారిపై పారుతున్న మురుగునీటిని పరిశీలిస్తున్న దృశ్యం

కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు శేఖర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షాకేర్, నాయకులు బండి సుదర్శన్, సదులు, కిరణ్, శ్రీధర్‌రెడ్డి, శ్రీను, ఆరీఫ్, అనిల్, చందు తదితరులు ఉన్నారు.

## మద్యం దుకాణాల ధరఖాస్తులకు శుక్రవారం తుది గడువు

- గురువారం వరకు 1,045 ధరఖాస్తులు
- కల్వకుర్తి పట్టణంలోని 44వ షాప్ నెంబరుకు అత్యధికంగా 55 ధరఖాస్తులు
- జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దిన్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 17 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో మద్యం దుకాణాల లైసెన్స్‌లకు ధరఖాస్తు గడువు శుక్రవారంతో ముగియనున్నదని జిల్లా ఎక్సైజ్ మరియు మద్య నిషేధం శాఖ అధికారి షేక్ ఫయాజుద్దిన్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 67 దుకాణాలకు లైసెన్స్‌లు జారీ చేసేందుకు ఈ నెల 4 నుంచి ధరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని, గురువారం సాయంత్రం వరకు మొత్తం 1015 ధరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. గురువారం ఒక్క రోజే 426 ధరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. దీని ప్రకారం ఇప్పటి వరకు ఒక్కో దుకాణ లైసెన్స్ కోసం సగటున 9 ధరఖాస్తులు అందాయన్నారు. శుక్రవారం చివరి రోజు కావడంతో వీటి సంఖ్య మరో 1000 ధరఖాస్తులు వచ్చే అవకాశం ఉన్నదని అంచనా వేసినట్లు ఆయన తెలిపారు. కల్వకుర్తి స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు అత్యధికంగా 17 దుకాణాలకు 450 ధరఖాస్తులు అందాయన్నారు. కల్వకుర్తి పట్టణంలోని 44వ షాప్ నెంబరు అత్యధికంగా 55 ధరఖాస్తులు అందాయని తెలిపారు. హైదరాబాద్ సమీపం, రంగారెడ్డి జిల్లా సరిహద్దు ప్రాంతం కావడంతోనే తీవ్రమైన పోటీ నెలకొన్నట్లు భావిస్తున్నారు. రెండో స్థానంలో నాగర్‌కర్నూల్ స్టేషన్ పరిధిలోని 18 దుకాణాలకు గాను 300 పైగా ధరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ నెల 21న లక్కీ డ్రా నిర్వహించి లైసెన్స్ దారులను ఎంపిక చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తుర్కలపల్లి షాప్‌కి ఇంకా ఒక్క ధరఖాస్తు కూడా నమోదు కాలేదని, సాయంత్రం 5 గంటల వరకు వచ్చే ధరఖాస్తులు స్వీకరించబడుతాయని, ధరఖాస్తులందరు ఇట్టి విషయాన్ని గ్రహించాలని ఆయన సూచించారు.



ధరఖాస్తులు స్వీకరిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

## గ్రామాల అభివృద్ధే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యం

- ● అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం
- ● 9 కోట్ల రూపాయలతో బిటిరోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ

**అలంపూర్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** అలంపూర్ ఎమ్మెల్యే డా.విఎం అబ్రహం అలంపూర్ మండలం ర్యాలంపాడు గ్రామం (పుడురు ర.భ) నుండి జిల్లెలపాడు గ్రామం 7.కి.మీ. 9 కోట్ల రూపాయలతో బిటి రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి సుల్తానపురం గ్రామంలో ఎమ్మెల్యే డావిఎం అబ్రహం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన బిటి రోడ్డుకు నోచుకోని గ్రామాలకు సీఎం కెసిఆర్ కృషితో నేటితో ముగియనున్న సమస్యకు స్వస్తి పలకనుంది. నది అవతలి గ్రామాలైన ర్యాలంపాడు, సుల్తానాపురం, జిల్లెలపాడు గ్రామాలకు రవాణా సౌకర్యం కోసం తుంగభద్ర నదిపై బ్రిడ్జి నిర్మాణం కోసం 40 కోట్ల రూపాయలతో పూర్తి చేశాం. అలాగే కరెంటు సమస్య అధిగమించడానికి 15 లక్షల రూపాయలతో ఆపనులను కూడా పూర్తి చేసుకుని నాణ్యమైన కరెంటు వస్తుందని అలాగే మిషన్ భగీరథ నీళ్ల కోసం 1.50 కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ నీళ్ల ఇంటింటికి వస్తున్నాయి. ఇప్పటివరకు మూడు గ్రామాల్లో కోటి రూపాయలకు పైగా సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు చేయడం జరిగిందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అనేక గ్రామాలు నాగరికతకు దూరంగా ఉన్నాయని బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తూ గ్రామాలను చైతన్యం చేసిందన్నారు. నేడు గ్రామాల్లో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సౌకర్యం, విద్యుత్ సదుపాయం, రవాణా సౌకర్యాలు కల్పిస్తూ గ్రామాలను పట్టణాలుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. పల్లెలే పట్టుకొమ్మలు అన్న గాంధీజీ కలలను సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ నడుం కట్టారన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రతినెల గ్రామ పంచాయతీలకు నిధులు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్‌ఎస్ ప్రభుత్వం అన్నారు.



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

## ప్రజా సమస్యలపై బిజెపి బస్తీబాట

- ◆ మున్సిపల్, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా
- ◆ అధికార పార్టీ కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలని నేతల విమర్శలు

**భూత్పూర్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు భూత్పూర్ మండల బిజెపి నాయకులు గురువారం ప్రజా సమస్యలపై బస్తీబాట నిర్వహించారు. పార్టీ రాష్ట్ర నాయకులు సుదర్శన్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, సత్తూరు సత్తయ్యగౌడ్, పులగర్ల మల్లేష్‌ల నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్, తహసిల్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని పదివార్డుల్లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని నిరసనలు వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వ పథకాలు కేవలం బిఆర్‌ఎస్ కార్యకర్తలకే ఇస్తున్నారని ధర్నానుద్దేశించి సుదర్శన్‌రెడ్డి ప్రసంగిస్తూ ఆరోపించారు. డబుల్‌బెడ్ రూం ఇళ్లు అర్హులకు కాకుండా అనర్హులకు, వారి పార్టీ కార్యకర్తలకే కేటాయిస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలని, అర్హులందరికి రేషన్ కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ఎదుల ధర్నా నిర్వహించారు. తహసిల్దార్ కిరణ్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు రవిందర్ నాయకులు గొడుగు ఆంజనేయులు, ఫరూఖ్ హుస్సేన్, సదానంద్, హరినాథ్‌గౌడ్, పట్నంశ్రీను, పట్నం మల్లేష్, పట్నం శ్రీశైలం, చీపుర్ల భీంరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న బిజెపి నాయకులు, కార్యకర్తలు



తహసీల్దార్ కిరణ్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

## ప్రారంభమైన శ్రావణమాసం పూజలు

**కోయిల్‌కొండ, ఆగస్టు17 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్ కొండలోని ఆది ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం నుంచి శ్రావణ మాసం పూజలు ప్రారంభమయ్యాయి. ఆది ఆంజనేయస్వామి దేవాలయంలో కలశ స్థాపన, అఖండ దీపారాధనతో శ్రావణ ఉత్సవాలు నిర్వహించుకుంటూ స్వామివారికి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు ఆలయ అర్చకులు డిఎం రాఘవేంద్రరావు నిర్వహించారు. శ్రావణమాసం తొలి రోజున స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం



నిధి సేకరణకు రశీదు బుక్కులు ఇస్తున్న దృశ్యం

**మక్తల్, ఆగస్టు17 ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ పడమటి ఆంజనేయస్వామి మక్తల్ నాబిశిల బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం ప్రతి మున్సిపల్ వార్డు సభ్యులు, అదేవిధంగా వార్డులో ఉండే ప్రజలందరు పార్టీలకతీతంగా నిధి సేకరణలో పాల్గొనాలని నాభిశిల బొడ్రాయి ప్రతిష్టాపన కమిటి సభ్యులు పేర్కొన్నారు. వార్డుల వారిగా ప్రతినిధులకు హుండీలు, కరపత్రాలను, రశీదులు ఇవ్వడం జరిగింది. రూ. 500ల నుండి ఎక్కువ మొత్తం ఇచ్చే వారికి రశీదు ఇవ్వబడుతుంది. రూ.500లోపల ఇచ్చే మొత్తాన్ని హుండీలో వేయాల్సిందిగా వార్డు ప్రతినిధులకు సూచించారు. కార్యక్రమంలో 16 వార్డుల సభ్యులు పాల్గొన్నారు.

## పేట కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా ఎం.రామస్వామి



**కోయిల్‌కొండ, ఆగస్టు 17 ప్రభాతవార్త:** నారాయణపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా మండల కేంద్రమైన కోయిల్ కొండకు చెందిన ఎం.రామస్వామిని రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌ను ఎంపిక చేస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఎంపికైన ఎం.రామస్వామి మాట్లాడుతూనాపై నమ్మకముంచి నన్ను నారాయణపేట నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ పార్టీలకు సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా ఎంపిక చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, నారాయణపేట నియోజకవర్గం ఇంఛార్జిశివకుమార్ రెడ్డికి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శివసేనరెడ్డికి, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ నవీన్ తదితర కాంగ్రెస్ పార్టీ నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానన్నారు

## నిరుపేద ఆర్యవైశ్య విద్యార్థి విద్యాభివృద్ధికి ఉప్పల ట్రస్ట్ చేయూత



వంశీకి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త:** చారకొండ మండల కేంద్రానికి చెందిన వంశీ నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన వాడు. వంశీ విద్యాభివృద్ధిలో ముందున్నప్పటికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో విషయం తెలుసుకున్న ఉప్పల ట్రస్ట్ వ్యవస్థాపకులు, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ముందుకొచ్చి వెంకటేష్ విద్యాభివృద్ధికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. గురువారం ఉప్పల ట్రస్ట్ సభ్యులు వంశీకి ఉప్పల వెంకటేష్ సమకూర్చిన రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. వంశీ విద్యాభివృద్ధికి అన్ని విధాల ఉప్పల వెంకటేష్ సహకరిస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఉన్నారు.

## ఆలయ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

**అలంపూర్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రంగనాథ్ అక్రమంగా భక్తుల దగ్గర పూజల పేరుతో డబ్బులు వసూలు చేస్తూ వాటికి సరైన రశీదులు భక్తులు ఇవ్వకపోవడం, విధి నిర్వహణలో ఉంటూనే దేవస్థానంలోని ఛైర్మన్ కార్యాయలంలో అన్యమతస్తులతో సమావేశాలు ఏర్పాటు, దేవస్థానానికి వచ్చే ఓ భక్తుల కూతురును అన్య మతస్తుడితో వివాహం జరిపించే ప్రయత్నం చేయడం వంటి తదితర ఆరోపణలతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రంగనాథ్, సీనియర్ అసిస్టెంట్‌ను విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఆలయ ఛైర్మన్ కృష్ణయ్య, ఈఓ పురందర్ తెలిపారు.

## రహదారిపై దుమ్ము.. ప్రయాణించేది ఎలా!?



రహదారిపై దుమ్ము అలుముకున్న దృశ్యం

**గండీడ్, ఆగస్టు 17 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా మహ్మదాబాద్ మండల పరిధిలో గురువారం మహబూబ్‌నగర్, చించోలి 4 లైన్ పనులు చేపట్టారు. ప్రస్తుతం రహదారి పనులు చేస్తున్న సమయంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మట్టివేసి కాంట్రాక్టర్ అలాగే వదిలేయడంతో వాహనాలు వెళ్తుండగా దుమ్ము అధికంగా వచ్చి ద్విచక్ర వాహన దారులకు రహదారి కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రహదారి పనులపై చేపడుతున్న సమయంలో నీరు చల్లకపోవడం కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.

## కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ బిజెపి నిరసన

**ఇటిక్యాల, ఆగస్టు 17 ప్రభాతవార్త:** తొమ్మిదేళ్లుగా ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు, దళిత బంధు, బిసి బంధు వంటి పథకాలు ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలో బిజెపి అధికార ప్రతినిధి రాజగోపాల్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవంతో బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు బయట నుంచి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ అజిత్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అధికార ప్రతినిధి రాజగోపాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తొమ్మిది గంటలకు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని పథకాలను అందరికి ఇవ్వడం లేదనికేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నారని కులాల పేరుతో పథకాలను ప్రవేశపెట్టిప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కెకెరెడ్డి, కార్యవర్గ సభ్యులు తిమ్మారెడ్డి, నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, అబ్దుల్లా, మాణిక్యరెడ్డి, నరసింహ, జయరాజ్, కృష్ణ, రామ్‌రెడ్డి, వీరన్న, వెంకటేష్, ధనుంజయగౌడ్ పాల్గొన్నారు.



సీనియర్ అసిస్టెంట్ అజిత్‌కు వినతి పత్రం ఇస్తున్న బిజెపి పార్టీ నాయకులు

## బిజెపి జెండావిష్కరణ

● రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించి బిజెపిని అధికారంలోకి తెచ్చుకుందాం : బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ





పార్టీ జెండావిష్కరణ చేస్తున్న డికె అరుణ

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు17 ప్రభాతవార్త:** పట్టణంలోని వార్డులో బిజెపి జెండావిష్కరణలో భాగా 31వ వార్డులో బిజెపి జెండాను బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికెఅరుణ 31 వార్డులో నెమలికంటి రామాంజి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వాగతం పలికిక్రేన్ సహాయంతో గజమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకు చేసిందేమి లేదని, మున్సిపాలిటీల అభివృద్ధి జరుగుతుందంటే అదినరేంద్రమోడీ వల్లనే అన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రజలందరు భారతీయ జనతా పార్టీని గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని తీసుకువచ్చే విధంగా కృషిచేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. అన్ని టాక్స్ లు అధికంగా పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించి బిజెపిని అధికారంలోకి తెచ్చుకుందామని అన్నారు. బెల్టు షాపులు పెట్టి ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బులు దోచుకుంటున్నారని, వారి ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు.

## మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇంఛార్జిని సన్మానించిన ప్రదీప్‌కుమార్‌గౌడ్



**దేవరకద్ర,ఆగస్టు 17 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇంఛార్జి రంగ రాజన్‌మోహన్ కుమార్ మంగళంను దేవరకద్రకు చెందిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ గురువారం ఘనంగా సన్మానించారు. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మహబూబ్‌నగర్‌అసెంబ్లీ సమీక్ష సమావేశానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇంఛార్జి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయనను ప్రదీప్‌కుమార్‌గౌడ్‌ను కలిసి శాలువాతో సత్కరించారు.అనంతరం అక్కడ నిర్వహించిన మీడియా సమావేశంలో కూడా ప్రదీప్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం




**చిన్నచింతకుంట,ఆగస్టు 17 ప్రభాతవార్త:** మండలానికి జూనియర్ కళాశాల మంజూరు చేస్తే జిఓ జారీ చేయడంపై గురువారం బిఆర్ఎస్ శ్రేణులు, సీఎం కెసిఆర్, మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈసందర్భంగా జడ్పీచైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా నెరవేర్చిందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని ఆమె తెలిపారు. అంతకు ముందు బిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రధాన రహదారుల మీదుగా ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో విండో ఛైర్మన్‌సురెందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కోటరాము, గ్రామ సర్పంచ్ మోహన్‌గౌడ్, యూత్ అధ్యక్షులు లంకాల రాఘవేందర్‌రెడ్డి,సర్పంచ్‌లు రఘువర్ధన్‌గౌడ్, ప్రభాకర్, కాంతారావు, సతీష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



అమిస్తాపూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడు

**భూత్పూర్,ఆగస్టు 17 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మున్సిపల్ పరిధిలోని అమిస్తాపూర్‌లో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం జడ్చర్ల నిమ్మ బావిగడ్డకు చెందిన మూడవత్ లక్ష్మణ్ (30) అనే కూలీ పని చేసుకుని బతికే యువకుడు మహబూబ్‌నగర్ నుంచి భూత్పూర్ వైపు టివిఎస్ మోపెడ్‌పై వస్తుండగా అమి స్తాపూర్ వద్ద రోడ్డుపై వెనక వైపునుంచి వేగంగా వచ్చే గుర్తు తెలియని వాహనం ఢీకొట్టగా లక్ష్మణ్ తలమీదుగా వాహనం వెళ్లగా యువకుడి తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వదిన మూడవత్ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా విగ్రహాల ప్రతిష్టాపన

● గ్రామస్తులతో పాటు వేల సంఖ్యలో భక్తుల సందర్శన
● ఎమ్మెల్యే ఆల దంపతుల సమక్షంలో విగ్రహాల ప్రతిష్ట





**భూత్పూర్,ఆగస్టు 17 ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్వగ్రామం అన్నాసాగర్‌లో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో నూతనంగా పునర్నిర్మించిన విగ్రహాలను ఎమ్మెల్యే ఆల సమక్షంలో ప్రత్యేక అర్చక స్వాముల వేద మంత్రోచ్చరణాలతో తిరుపతి నుండి కొను గోలు చేసి తెచ్చిన విగ్రహాలను ప్రతిష్టించారు. పాత ఆంజనేయస్వామి ఆల యం శిథిలావస్థకు చేరుకోగా ఎమ్మెల్యే ఆల సొంత ఊరు అభిమానంతో ముందుకు వచ్చి పునర్నిర్మాణానికి శ్రీకారంచుట్టారు. ప్రస్తుతం ఈ గుడి సర్వాంగ సుందరంగా మారి సర్వాంగ సుందరంగా తయారైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు భూత్పూర్ మండలం నుంచే కాకుండా నియోజకవర్గం,ఉమ్మడి జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తు న్నారు. ప్రతిష్ట కార్యక్ర మాలు శనివారం వరకు జరగనున్నాయని ఎమ్మెల్యేఆల సోదరుడు ఆల శశివర్ధన్‌రెడ్డి తెలిపారు. తొలిరోజు పూజ కార్యక్రమానికి భూత్పూర్ మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్, ఎంపిపి ఛైర్మన్ కదిరె శేఖర్‌రెడ్డితో పాటు నాయకులు సత్తూరు నారాయణగౌడ్, సత్తూరు అశోక్‌గౌడ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సహాయం చేద్దాం

● మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ ● ధర్మాపూర్‌లో భవిత సెంటర్ ప్రారంభం



భవిత సెంటర్‌ను ప్రారంభిస్తున్న డీఈఓ

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 17 ప్రభాతవార్త:** ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహకరించాలని వారి అండగా నిలవాలని మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ అన్నారు. ధర్మాపూర్ ఉన్నత పాఠశాలలో మహబూబ్‌నగర్ గ్రామీణ మండలానికి సంబంధించిన భవిత సెంటర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ ప్రారంభించారు. బదిలీపై మండలానికి వచ్చిన ఐఆర్‌పిలు విజయలక్ష్మి, అర్చన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మాపూర్‌లో భవిత సెంటర్‌ను ఏర్పాటు చేశారు. దీనిద్వారా సుమారు 20 మంది విద్యార్థులకు ప్రతిరోజు జీవన నైపుణ్యాలపై శిక్షణ, అలాగే ప్రతి శుక్రవారం ఫిజియోథెరపిస్టు డా. అక్బర్‌చే ఫిజియోథెరపి సర్వీసెస్ అందిస్తారు. ఈసందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను సానుభూతితో చూడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. వారికి కావలసిన శిక్షణ సమగ్ర శిక్ష ద్వారా నియామకం కాబడిన ఐఆర్పీలు ఇస్తారని దీనిని గ్రామ పెద్దలందరు కూడా సహకరించి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను గుర్తించి వారికి భవిత సెంటర్‌కు పంపించాల్సిందిగా సూచించారు.విద్యార్థులకు సేవ చేయడం మన అదృష్టంగా భావించి చిత్తశుద్ధితోవారికి సేవలు చేయవలెనని ఈసందర్భంగా ఐజిఆర్పీలకు సూచించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంఓబాలుయాదవ్, బైకాని,గ్రామ సర్పంచ్‌శ్రీనివాస్‌రెడ్డి, మండలవిద్యాశాఖ అధికారిజయశ్రీ, జడ్పీహెచ్‌ఎస్ ఎస్ఎంసి ఛైర్మన్ తిరుపతయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజల పక్షాన పోరాటం




మాట్లాడుతున్న మంగళం జంగాయ యాదవ్

● బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలి
● కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పార్లమెంట్ ఇంఛార్జ్, మంగళం జంగాయ యాదవ్

**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 17 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అంశంపై మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి అధ్యక్షత ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ జిల్లా ఎన్నికల పార్లమెంట్ ఇంఛార్జి మంగళం జంగా యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో పలు అంశాల మీద చర్చించడం జరిగింది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోపార్టీ అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించారు. బూత్‌స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్, బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వాలపై ప్రజల ముందు దోషులుగా ఉంచాలని ప్రజల పక్షాన పోరాటం చేయాలని ఈసందర్భంగా నాయకులు ప్రసంగించారు. సమావేశంలో మాజీ పిసిసి అధికార ప్రతినిధి నాగరాజు, ఎన్నారై పోలీసు చంద్రశేఖర్‌రెడ్డి, యువ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి, పిసిసి సభ్యులు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బి. నర్సింలు, జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, జిల్లా సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ మండల అధ్యక్షులు రాజప్పగౌడ, గణేష్‌కుమార్, పరమేశ్వర్, చెన్నయ్యసాగర్, మహెందర్‌రెడ్డి, విఘ్నేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తులసిరాజు, నీరజ్‌కుమార్ ఎంపిటిసి, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గొల్లపల్లి నారాయణ, కర్రె అంజప్ప, పెద్దింటి మల్లేష్, బిసి సెల్ నాయకులు కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, మందుల నరెందర్, మైనార్టీ సెల్ నాయకులు నూరుద్దిన్, రహమతుల్లా, ఫయాజ్, అసముద్దిన్, అన్వర్, మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు రవికుమార్, అరుణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శులు శరణప్ప, వివేక్ వర్ధన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు రవికుమార్, కల్లూరి గోవర్ధన్, లింగం, రామన్‌గౌడ్, సీనియర్ నాయకులు గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌లింగం, లక్ష్మణ్, ఓబులేష్, రాజేందర్, నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లను బలోపేతం చేసిన ఘనత కేసీఆర్‌దే

● మంత్రి నిరంజన్‌రెడ్డి కృషితో స్టడీ చైర్స్ పంపిణీ
● జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్



మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

**వనపర్తి టౌన్,ఆగస్టు 17, ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని 30వ వార్డులో ఐజయ్య నగర్ కాలనీలో ఎస్సీ కాలేజ్ హాస్టల్ , పాలిటెక్నిక్ జూనియర్ కళాశాల విద్యార్థులకు మంత్రి నిరంజన్ రెడ్డి కృషితో మంజూరు చేసిన 168 స్టడీ చైర్స్‌ను విద్యార్తులకు జిల్లా అధికార ప్రతినిధి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటుఅయిన తెలంగాణ ప్రభుత్వంలో సంక్షేమ హాస్టళ్లను బలోపేతం చేయడం జరిగిందని గతం కంటే మెరుగైన వసతులను కల్పించి కార్పొరేట్ హాస్టళ్లకు దీటుగా నిలిపిన ఘనత ముఖ్య మంత్రి కేసీఆర్‌దేనని,సన్న బియ్యంతో మొదలుపెట్టిన సంక్షేమకార్యక్రమాల్లో భాగంగా అన్ని రకాల వసతులను కల్పిస్తు కాస్మొటిక్స్ ఛార్జీలను పెంచి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలకపాత్ర పోషిస్తుందని కొనియాడారు. విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపాలిటీ నుండి దోమలు ప్రభలకుండా పారిశుధ్యపనులనుఎప్పటికప్పుడు చేపట్టడం జరుగుతుందని మంత్రి నిరంజన్‌రెడ్డి కృషితోఅన్ని వసతులుకల్పించడం జరిగిందని ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకుసౌకర్యంగా ఉండడానికి కళాశాల విద్యార్థులకు 168 స్టడీ చైర్స్ మంజూరు చేయించిన మంత్రి నిరంజ న్‌రెడ్డికి శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌రాజు, భారాస నాయకులు క్రాంతి కుమార్‌గౌడ్, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ చైర్స్ పంపిణీ చేస్తున్న వాకిటి శ్రీధర్

# ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ బిజెపి ధర్నా



తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట,ఆగస్టు 17 ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బిజెపి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు గురువారం బిజెపి మండల కమిటి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు మాట్లాడుతూ పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల మంజూరు, నిరుద్యోగ భృతి, రైతులకు పావలి వడ్డి రుణాలు, తెల్లరేషన్ కార్డులు మంజూరు, దళితులకు మూడెకరాల భూమి,అర్హులందరికి పెన్షన్ మంజూరు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి మభ్యపెట్టే మాయమాటలు నమ్మే స్థితిలోరాష్ట్ర ప్రజలు లేరని విమర్శించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కృష్ణయ్యకు అందజేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కురువ రమేష్, జిల్లా నాయకులు రాములు, మహేష్, చంద్రుడు,నరసింహ, మండల నాయకులు బాలచందర్, జట్టెం కృష్ణయ్య, సోషల్ మీడియా కన్వీనర్ మహేష్, కురువ వెంకటేష్, సురెందర్, రమేష్, నవీన్, సతీష్, శివ, కుమార్, విష్ణు, మల్లికార్జున్ పాల్గొన్నారు.

# గృహలక్ష్మి దరఖాస్తులను పరిశీలించాలి : జిల్లా కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 17 ప్రభాతవార్త:** గృహలక్ష్మి పథకం కింద వచ్చిన దరఖాస్తులన్నింటిని పరిశీలించి సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ ఆదేశించారు.గృహలక్ష్మి పథకంపై గురువారం ఆయన సమీకృత జిల్లాఅధికారుల కార్యాలయంలోని తనచాంబర్ నుండి ఎంపిడిఓలు,ఎంపిఓలు, ఎపిఓలతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహలక్ష్మి పథకం కింద ఇదివరకే దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, అయితే ఆ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని, ఇందుకుగాను మండలంలో మూడు బృందాలను ఏర్పాటు చేసుకుని ఒక బృందానికి ఎంపిడిఓ మరో బృందానికి ఎంపిఓ మరో బృందానికి ఎపిఓ, అలాగే పట్టణ స్థాయిలో మున్సిపల్ వార్డు ఇంఛార్జిలను బృంద అధ్యక్షులుగా నియమిస్తూ పరిశీలన చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మహిళలు మాత్రమే గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని,దరఖాస్తుదారు గ్రామానికి సంబంధించిన వారా, కాదా? నివాసానికి సంబంధించిన ఆధారం, కులం, ఆధార్‌తో పాటు, అవసరమైన వివరాలను సేకరించాలని అన్నారు. అలాగే ఈ పథకం కింద దివ్యాంగులకు 5 శాతం కేటాయింపులు ఉన్నందున దరఖాస్తులతోపాటు సదరం సర్టిఫికెట్ ఉన్నదిలేనిది పరిశీలించుకోవాలన్నారు.గృహలక్ష్మి పథకం కింద జిల్లాలో 60,613 దరఖాస్తులు వచ్చాయని ప్రభుత్వం నుండి ఎప్పటికప్పుడు వచ్చే ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు కృషి చేయాలని చెప్పారు. స్థానిక సంస్థల ఇంఛార్జి అదనపు కలెక్టర్, డిఆండిఓ యాదయ్య, గృహ నిర్మాణ శాఖ ఈఈ వైద్యం భాస్కర్, డిపిఓ వెంకటేశ్వర్లు, ఈ విడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించాలి

● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవని సతీష్ మాదిగ



తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దేవని సతీష్ మాదిగ

**లింగాల,ఆగస్టు 17 ప్రభాతవార్త:** అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవని సతీష్ మాదిగ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు, దళిత బంధు పథకం, బిసిబంధు, గృహలక్ష్మి పథకం, మైనార్టీ బంధు పథకాలను వెంటనే అందించాలని కోరారు. అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తరువాత తొలుత ముఖ్యమంత్రి దళితున్ని కెసిఆర్ మోసం చేశాడని తెలిపారు. లింగాల మండలంలో వేలమంది ప్రజలకు సొంత ఇండ్లు లేవని, ఇండ్లు నిర్మించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దాసరి యాదయ్య, జిల్లా కో ఆర్డినేటర్ పోల్దాస్ రాములు, సత్యనారాయణ, దాసరియాదయ్య, రంజిత్‌కుమార్, నవీన్, సంతోష్, అకిల, అంజి పాల్గొన్నారు.

## బహుజన వీరుడు సర్దార్ పాపన్న

- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్



పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 17, ప్రభాతవార్త :** నాటి పాలకుల దురాగతాలను, అరాచకాలను అణిచివేసేందుకు పుట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతీ కాలనీలోని గ్రీన్‌బెల్ట్‌లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణలో పాల్గొని మాట్లాడారు. మహనీయులు ఏ ఒక్క కులానికో కాకుండా అందరి కోసం పాటుపడ్డారని గుర్తుచేశారు. తెలంగాణఏర్పడిన తర్వాత మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం జరుగుతున్నదన్నారు. హైదరాబాద్‌లో అన్ని కులాలకు ఆత్మగౌరవభవనాలు నిర్మించామని తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్, రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పల్లెరవి, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న,జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌రాజేశ్వర్‌గౌడ్, గొర్రె కాపరుల సంఘం అధ్యక్షుడు శాంతన్నయాదవ్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి

**లింగాల,ఆగస్టు 17 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన లింగాల మండల కేంద్రంలోని గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మాకం సలేశ్వరం (46) బుధవారం మధ్యాహ్నం చేపల వేటకు వెళ్లాడని తెలిపారు. సాయంత్రం వరకు ఇంటికి రాకపోయేసరికి ఎంత వెతికినా ఆచూకీ తెలియలేదని చివరకు గురువారం మధ్యాహ్న సమయంలో గ్రామ సమీపంలోని ఓ బావి ఒడ్డున బట్టలు, చెప్పులు ఉండడం చూసి ఓ బాటసారి గ్రామస్తులకు తెలపడంతో బావిలో దిగి వెతకగా చేపల వలలో చిక్కుకుని శవమయ్యాడు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడికి భార్య కళమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## గృహలక్ష్మి లబ్ధిదారుల ధరఖాస్తుల పరిశీలన

**వెల్దండ, ఆగస్టు 17 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికై లబ్దిదారుల నుంచి ధరఖాస్తులను తీసుకుంటామని ప్రకటించడంతో ఇటీవల తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయాల్లో లబ్దిదారుల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. గురువారం లబ్దిదారులకు అందించిన ధరఖా స్తులను ఎంపీడీఓ శ్రీనివాస్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో గృహలక్ష్మి ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల పరిధిలో 3169 మంది లబ్దిదారులు ధరఖాస్తులు చేసుకున్నారని, ఆ ధరఖాస్తులను పరిశీలిస్తున్నామన్నారు. అర్హులైనవారికి రాష్ట్ర ప్రభుత్వం విడతల వారిగాడబుల్‌బెడ్‌రూం ఇండ్ల సహాయాన్ని అందిస్తుందన్నారు.కార్యక్రమంలో ఎంపీఓ సునిత, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## ఆలయాల అభివృద్ధికి చేయూత

**వెల్దండ, ఆగస్టు17 ప్రభాతవార్త:** ఆలయాలాభివృద్ధికి అన్ని విధాలుగా సహక రించి అభివృద్ధి పరుస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు.వెల్దండ మండలంకొట్ర,బండో నిపల్లి గ్రామాల్లోనిశ్రీచెన్నకేశవస్వామి ఆలయం, పోచమ్మ, ఈదమ్మ ఆలయాలను గురువారం సందర్శించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు చెన్న కేశవస్వామి ఆలయ నిర్మాణానికి రూ.1,20లక్షలు, పోచమ్మ, ఈదమ్మ ఆల యాలాభివృద్ధికి రూ.1లక్ష చెక్కును నిర్వాహకులకు అందించారు.కొట్ర గ్రామానికి చెందిన ఉడుతల అల్లాజీ ఇల్లు ఇటీవల కూలిపోవడంతో అల్లాజీని పరామర్శించి కుటుంబానికి అండగా నిలిచి ఇంటి నిర్మాణానికి సహకరిస్తా న్నారు. బండోనిపల్లి గ్రామానికి చెందిన మహేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. మహేష్‌ను పరామర్శించి కుటుంబానికి అండగానిలుస్తానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు,మాజీ ఎంపీటీసీ కడారికృష్ణయ్య, ఆలయ కమిటీ సభ్యులుఅల్లాజీ, వెంకటయ్య, హుస్సేన్, శ్రీను,సత్యం, మాజీ ఎంపీటీసీ శంకరయ్య, వార్డు సభ్యులు గోవర్ధన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డిరెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు.